

# కేంద్ర మంత్రిని కలసిన బీజేపీ నాయకులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, నల్లగొండ పార్లమెంట్ కో-కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 15, జూన్ 2024 పేజీలు - 8


# ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలి

## రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రొఫేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అదువల్ల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరినీ బడికి పంపిచాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 600 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, అందుల్లో భాగంగా నల్గొండ జిల్లాకు 50 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరల్లో 13000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులతో పాటు డైనింగ్ హాల్, టాయిలెట్లను 15 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. బ్రాహ్మణ వెల్లెంలకు త్వరలోని ఒక్కోటి ఐదు లక్షల రూపాయలతో ఇండ్లు కట్టిస్తామని, 70 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల పాఠశాలను జిల్లాలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, చదువుకుంటేనే కుటుంబాలు బాగుపడతాయన్నారు. జిలాల కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ పాఠశాలలను మహ ర్ధశకు తీసుకువచ్చే అవకాశం వచ్చిందని అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, రెండు మూడు రోజుల్లో జిల్లాలో అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి, డిఈఓ భిక్షపతి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, బ్రాహ్మణవెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు అంతేకాక టాయిలెట్స్‌ను తనిఖీ చేశారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



సూర్యాపేట క్రైం, మేజర్‌న్యూస్ : జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల, డ్రగ్స్, నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యలపై జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. మాదక ద్రవ్యాల వినియోగం పట్ల కలిగే నష్టాలను యువతకు అవగాహన కల్పోంచి, సూర్యాపేట జిల్లా ను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చటానికి సంబంధిత అధికారులందరూ కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన అలవాట్లను గమనిస్తూ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీఫ్ కుమార్, జెడ్పి సీఈఓ వివి అప్పారావు, డిఆర్‌డిఓ మధుసూధన్ రాజు, డిఎం అండ్ హెచ్ఓ కోటాచలం, ఆర్డీవోలు సూర్యాపేట వేణుమాధవ్, కోదాడ సూర్యనారాయణ, సిసెక్షన్ సూపరిడెంట్ శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్

## పాఠశాలలో ఫీజులో 50శాతం రాయితీ అందించాలి

8లో

# ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తాం

*డేటా కరెక్షన్‌కు సంబంధించన దరఖాస్తులు 15 రోజుల్లో పూర్తి చేస్తాం*

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




నల్గొండ జిల్లా బ్యూరో

ధరణి, రాష్ట్ర ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్‌పై రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవిన్యూ అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన ధరణి పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలె క్టర్ వివరణ ఇస్తూ కోర్ట్ కేసులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని, డేటా సవరణకు సంబంధించినవి 15 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతు ధరణిలో ఉన్న దరఖాస్తులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, పోర్టల్‌లో ఉన్న దరఖాస్తులన్ని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఆర్‌డిఓలు, తహసిల్దార్లతో ప్రతి రోజు సమీక్షించాలని, పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాలపై ఎక్కువ దృష్టి సారించాలని తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ఆలేరు పట్టణంలో పర్యటిస్తా ప్రజాసమస్యలను పరిష్కరిస్తా

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణంలో పర్యటిస్తా పారిశుద్ధ్య పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడారు. బీర్ల ఐలయ్యతో పాటు ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతి మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో అందరూ అధికారులు పాల్గొనాలని తెలిపారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా, చెత్తను ఆలేరు పెద్ద వాగులో వేయకుండా, డంపింగ్ యార్డ్‌ను వాడలన్నారు. అలేరు మున్సిపాలిటీలో టాక్స్ చెల్లిస్తున్నారా అని ఆడిగి తెలుసుకున్నారు. పట్టణంలో నూతన నిర్మాణలను ఎక్కడ ఎక్కడ జరుగుతున్నాయో పూర్తి సమాచారం మున్సిలల్ అధికారుల వద్ద ఉండాలన్నారు. అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే నోటీసులు అందజేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అలేరు పట్టణంలో ఈ నెల 18-20తేదీల్లో అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు.

సూర్య



# మల్లెవాని చెరువు కట్ల వెడల్పు చేయాలని ఎమ్మెల్యేను కోరిన ఎల్లంల జంగయ్య



భువనగిరి మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని నమాత్‌పల్లి గ్రామములో వెలసిన లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంనుకు పోవు మార్గం ఇరుకుగా ఉన్నందున శుక్రవారం ఎల్లంల జంగయ్య అధ్వర్యంలో నమాత్‌పల్లి గ్రామవాసులు స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం గ్రాస్థులు చేప్పిన దానిని విని అందుకు తగిన చర్యలు తీసుకుంటామని వెంటనే ఐబి అధికారులకు తగిన నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మట్ట శంకర్ బాబు గౌడ్, ఎల్లంల వెంకటేశ్, కొండాపురం చంద్రమౌళి, కొండాపురం గణేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 42,04,074.

# నేడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాక



నూతనకల్, మేజర్‌న్యూస్ : నేడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండల కేంద్రానికి విచ్చేయనున్నట్లు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫామ్స్ అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరవునున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేటి నుండి కలియుగ హరిహర క్షేత్రంలో ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు

## పూలు విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలంకరణ

## మూడు రోజులు అన్నదాన కార్యక్రమాలు







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సాగర్ హైవే పైన ఉన్న వింజ మూరు గ్రామం వద్ద శ్రీ కలియుగ హరిహర క్షేత్రం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మో త్సవాలు 15వ తేదీ శనివారం నుంచి 17వ తేదీ వరకు ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు కావేటి శ్రీనివాస్ రావు, కుటుంబ సభ్యులు తెలిపారు. మొదటిరోజు శనివారము పెళ్లి కుమారుని సేవ, ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పంచగవ్య ప్రాసన, ఆకల్మష హోమము, సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, రాత్రి 7 గంటల నుంచి తొమ్మిది గంటలకు అంకురార్పణము, ధ్వజారోహణము, రెండవ రోజు ఆదివారం నిత్య హోమము, నిత్యబలి, ఉదయం 11 గంటలకు శ్రీవారి బ్రహ్మోత్సవ కళ్యాణం, శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం ఐదు గంటల నుండి గరుడోత్సవము, నంది ఉత్సవము, నిత్య పూజ, నిత్య హోమము, నిత్యబలి ఉంటుందని తెలిపారు. మూడవరోజు సోమవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అవబృదోత్సవం, చక్రస్నానము, మహా పూర్ణాహుతి, సాయంత్రం ఏడు గంటలకు ధ్వజ అవరోహనము, ద్వాదశ ప్రదక్షిణము, ఏకాంతోత్సవము, అనంతరం ఆశీర్వచనం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మూడు రోజులు అన్నదానం కార్యక్రమం చేయవారు తేరేటిపల్లి విద్యావతి గురునాథం వింజమూరు, ఈ మూడు రోజులు స్వామివారికి పుష్ప మాలలు సమర్పించువారు కల్వకొల్లు రమాదేవి డాక్టర్.మోహన్ రెడ్డి చింతపల్లి ఇట్టి కార్యక్రమాలు కార్యనిర్వహణ బ్రహ్మ శ్రీమన్ హనుమాన్ దీక్షితుల స్వామి వారు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య మంగళ శాసనములతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# శాంతినగర్ పాఠశాలలో అక్షరాభ్యాసం

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన బడిబాట కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత పాల్గొని అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తల్లిదండ్రులు తమ పిల్లలన్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకొని ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానోపాధ్యాయురాలు అనసూర్య, ఉపాధ్యాయురాలు వహీదా, తల్లిదండ్రులు పత్తిపాటి అశోక్, ఆవుల శ్రీను, బొడ్డు మంచి ఏప్సీబా తదితరులు పాల్గొన్నారు.



# బడి బాట కార్యక్రమంలో దాడేంపల్లి సత్తయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని కొత్తపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చామల చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని కతాల్ గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు నిర్వహించిన "సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి" ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం రెండు జతల ఉచిత యూనిఫాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్‌లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులకు కూర్చోవడానికి డ్యూయల్ డెస్కులు, గ్రీన్ బోర్డులు, రక్షిత మంచినీటి సౌకర్యం, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడానికి వారానికి మూడు గుడ్లు మరియు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, వారానికి మూడు రోజులు రాగిజావ అందించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధనకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. కతాల్ గూడ పాఠశాలలో వార్డు పెద్దలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మరియు తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుతున్నదని అన్నారు. ఇంకనూ వేలకు వేలు ఖర్చు చేసి తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపుతున్న తల్లిదండ్రులు ఎవరైనా ఉన్నట్లయితే అన్ని వసతులతో నాణ్యమైన విద్యాబోధన అందించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ చిన్నారులను చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరాల పరమేశ్ యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండెంపల్లి సరోజ, వార్డు పెద్దలు కంకణాల నాగిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, పజ్జూరి ఇంద్రయ్య, దండెంపల్లి సత్తయ్య, పజ్జూరి పరమేశ్, కోరె అంజయ్య, ఆర్పీ మమత, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆశా కార్యకర్త సైదమ్మ, సునిత, రాధిక, పార్వతమ్మ, పామనగుండ్ల కళావతి, దాసరి ప్రశాంత్, ఉపాధ్యాయులు చాంద్ బీ, పాలబిందెల రాజశేఖర్, ఆరోగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో మౌలిక వసతులను కల్పించాలి


## - ఉప్పల శాంతి కుమార్

బీబీనగర్, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని గురుకులంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మాటలాడుతు గురుకుల పాఠశాలలోని మరుగుదోడ్లు, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్దులకు నాణ్యమైన భోనంను అందించాలని, గతంలో గురుకులలో జరిగిన అవకతవకలు జరగకుండ అధికారులు చూడాలని కోరుతు జిల్లా రివిజనల్ కో-అర్డినేటర్ రజనికి వినతి పత్రం ఇచ్చారు. గురుకులలో ఫుడ్ ఫాయిజన్, విదాక్దుల మరణాల పట్ల మరల జరగకుండ తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిత్యం అధికారులు గురుకులాలను పర్యవేక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, నాయకులు సందీప్, తలిదండ్రులు బాల నరసింహ, దయాకర్, లింగస్వామి తదితరులు పాల్గోన్నారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతిగా వరకు మిగిలిన సీట్ల కొరకు అర్హత గల విద్యార్థుల నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 20వ తేదీ దరఖాస్తుకు చివరి తేదీ, 24వ తేదీ ప్రవేశ పరీక్ష.

# సేవా కార్యక్రమాలకు దిక్సూచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెన్న మహేష్



**– గాదె శ్రీనివాస్**

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని 17వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ చెన్న స్వాతి భర్త బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెన్న మహేష్ తన జన్మదిన వేడుకలను భువనగిరి మున్సిపాల్ పారిశుద్ధ్య కార్మికుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 17వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు గాదె శ్రీనివాస్ మాటలాడుతు రాజకీయమే కాదూ, నిత్యం పేదలకు అండగా ఉంటారని అన్నారు. గతంలో కరోన సమయంలో ఎంతో మందికి తన స్వతం నిధులతో ఆదుకున్న సామాజిక వేత్త చెన్న మహేష్ అని కోనియాడినారు. తన వార్డు ప్రజలను నిత్యం వెన్నంటు ఉంటు,వార్డులో పేదలకు తాను ఉన్నాని,ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు. వార్డును అన్ని విధాలుగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో అబివృద్ధి చేసారని తెల్పారు. ఈ జన్మదినం వేడుకల సందర్బంగా శుక్రవారం పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను అందించినారు. ఈ జన్మదిన వేడుకలను వార్డు ప్రజలు, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి వారు ఘనంగా నిర్వహించారు.

# అమ్మ ఆదర్శ కమిటీ పనుల సమీక్ష



నూతనకల్, మేజర్‌న్యూస్ : అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సి.ఈ. ఓ.అప్పారావు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులు పర్యవేక్షించి మాట్లాడారు. అదేవిదంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రేపు ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ నందు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫామ్స్ అందిచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మధుసూదన్ రాజు, జిల్లా విద్యాధికారి అశోక్, మండల రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి సునీత, మండల విద్యాధికారి రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



భువనగిరి (చౌటుప్పల్), మేజర్‌న్యూస్ : పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 64 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి హామీల అమలు కోసం చిత్తశుద్దితో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల తహసిల్దార్ హరికృష్ణతో పాటు ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్సై మల్లేష్




కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ మానవత్వం చాటుకున్నారు. రోడ్డుపై వ్యక్తి పడిపోయి ఉండడాన్ని గమనించిన ఎస్సై మల్లేష్ 108కి సమాచారం అందించి, తన సిబ్బందితో కలిసి అంబులెన్స్‌లో ఎక్కించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన

# వసుకుల సత్యనారాయణకు ఘనంగా సన్మానం



దేవరకొండ, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన వసుకుల సత్యనారాయణ గత 24 సంవత్సరాలుగా వివిధ రంగాల్లో అన్ని వర్గాలతో మమేకమై సామాజిక ఉద్యమాల్లో ప్రజాస్వామ్య బద్దంగా సేవా కార్యక్రమంలో పాల్గొని వృత్తిపరంగా అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్‌గా పుట్టంగండిలో పనిచేస్తూ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, అంబేద్కర్ వాదిగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజల మెప్పు పొందుతూ సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉంటూ సేవలందిస్తున్నందుఉగాను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మున్ముందు ఎన్నో పదోన్నతులు పొందుతూ ఉద్యోగ పరంగా, సమాజానికి సంఘానికి సమాజ శ్రేయస్సుకు సహకారిగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లింగయ్య జాతీయ అవార్డు గ్రహీతలు చొల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ల కృష్ణచారి, సయ్యద్ అజ్మతుల్లా, కొప్పరి శ్రీను, వనం బుచ్చయ్య పాల్గొన్నారు.

# మత్స్యశాఖ అధికారికి వినతిపత్రం

**రమణ ముదిరాజ్**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి సంబంధించిన సొసైటీచెరువులో చేపల లూటి విషయమై జిల్లా మత్స్యశాఖ అధికారిని కలిసి నివారణకు చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంక్షేమ సంఘం టిఆర్ఎస్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా చెరువులో పరిసర ప్రాంత వ్యక్తులు అన్యాయంగా అక్రమంగా దిగి వలలు వేసి చేపలు దొంగిలించకపోతున్నారని ఇట్టి విషయమై సొసైటీకి సంబంధించిన మత్స్యకారులు వారించినా వినకపోగా మీ జిల్లా అధికారి చెప్పినారు మీకు ఈ చెరువుకి ఏం సంబంధం లేదని అయినా మీరెందుకు ఇక్కడికి వచ్చినారు మీ సద్దులు కూడా ఇక్కడ పెట్టుకోవడానికి వీల్లేదు అంటూ గొడవలకు దిగుతున్నారని ఈ విషయంలో మత్స్య అధికారిని వివరణ కోరగా తాను అలా అనలేదన్నారంటూ ఏదేమైనా సింగరాజు పల్లి రిజర్వాయర్ (గతంలో లింగాల చెరువు) ప్రాజెక్టు పూర్తి కానంతవరకు అక్కడ లైసెన్స్‌ల గురించి ఎవరూ దరఖాస్తు చేసుకునేంతవరకు ఆ ప్రాజెక్టులో భాగమైన చెరువులోని నీరు ప్రవహించినంత వరకూ ఆ నీటిలో ఉండే చేపల మీద పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉంటాయని పరిసర ప్రాంత ప్రజలకు ఆ ఏరియా సిఐకి, ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కోరుతున్నామన్నారు. ఇకనుండి మత్స్యకారుల పొట్టలు కొట్టేలా చెరువులో ఎవరైనా దిగి చేపలు పడితే వూరుకునే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో చెరువు సొసైటీ అధ్యక్షుడు మేళ్ళ యాదయ్య, ప్రధాన కార్యదర్శి సాయికుమార్, శంకరయ్య, సారయ్య, లక్ష్మమ్మ, అయోధ్య, రాములు, జంగయ్య, పార్వతమ్మ, వెంకటయ్య, బాలమ్మ, అంజనేయులు జంగయ్య తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలోని నాలాల ఆక్రమణల పై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం





భువనగిరి (చౌటుప్పల్), మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో ఉన్న నాలాల ఆక్రమణలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలాలపై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలంని అధికారులను ఎమ్మెల్యే అదేశించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో శుక్రవారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పర్యటించి ఆక్రమణలకు గురైన నాళాలను, డ్రైనేజి వ్యవస్థను, అసంపూర్తిగా ఉన్న రోడ్లను, చెరువు కట్టను పరిశీలించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అధికారుతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు హడావుడిగా పనులు ప్రారంభించి నిధుల కొరతతో పనులు పూర్తి చేయలేకపాయారన్నారు. డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు అస్తవ్యస్తంగా మారాయన్నారు. గతంలో ఏర్పాటు చేసిన 12 ఫీట్ల మురికి కాల్వల అక్రమణలను వెంటనే తొలగించి మురికి నీరు ఆగకుండా యధావిధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఎటువంటి బాధ్యతలు అప్పగిం చిన పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించే బాధ్యతను పార్టీ నాయ కత్వం తనకు అప్పగిస్తే తాను అతని గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఈ గెలుపుకు సహకరించిన ప్రజలందరికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ, వెంకటయ్య, సందగళ్ల విజయ సతీష్ గౌడ్, అరుణ బాలకృష్ణ, బండమీది మల్లేషం, కొయ్యడ సైదులు, మంజుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇంద్రసేనారెడ్డి, దేవేందర్, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎంపీఓ దొడ్డి నరేష్




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీఓ దొడ్డి నరేష్ అన్నారు. మండల కేంద్రంలో డ్రై డే సందర్భంగా వివిధ దుకాణాల ముందు భారీ ఎత్తున పేరుకు పోయిన చెత్త వివిధ రకాల ప్లాస్టిక్ వస్తువులు రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ముందు చెత్త పేరుకు పోవడంతో గ్రామపంచాయతీ నుంచి దుకాణదారులకు గ్రామ ప్రత్యేక అధికారి ఏఓ కృష్ణసందీప్‌తో కలిసి నోటీసులు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిబంధనలకు వ్యతిరేకంగా మరే ఇతర వస్తువులు వీధులలో వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. గ్రామంలో వీధులలో ఇరువైపుల ఉన్న పచ్చని చెట్లను ప్రతి ఒక్కరు బాధ్యతగా పెంచాలని ఆయన అన్నారు. మండల వైద్యాధికారి స్రవంతి ప్రజలకు పలు సూచనలు ఇస్తూ పాత టైర్లల్లో, పాత కుళాయిలలో, నీటి తొట్టిలో నీరు నిలువ ఉండడం వలన తోక పురుగులు ఏర్పడి ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శివకుమార్, ఏఎన్‌ఎంలు దుర్గమ్మ, వీరమ్మ, వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు ఊర్మిళ, విజయ, పంచాయతీ సిబ్బంది శ్రవణ్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## ప్రభుత్వ విప్‌ను ఘనంగా సన్మానించిన ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్

రాజపేట, మేజర్‌న్యూస్ ః మండలంలోని రఘునాథపురం గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవంలో కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులైన భూదేవి సమేత స్వామివార్లను కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి మంగళ వాయిద్యాలు బాజా బజంత్రీలు, వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక ఎంపిటిసి బుడిగె రేణుక పెంటయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలయ చైర్మన్ చింతకింది రాందాస్, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, మాజీ సర్పంచ్ శ్రవణ్, నమిలే మహేందర్ గౌడ్, బింగి రమేష్, బల్ల యాదేశ్, ఇంజ నరేష్, బొంత సుధాకర్, డొంకెన భాస్కర్ పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రమాణస్వీకారం తర్వాత ఎయిమ్స్‌పైనే దృష్టి

## భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సాముహిక అక్షరాభ్యాసం మండలంలోని కొండమడుగు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలను ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పెర్కొన్నారు. గ్రామీగా ప్రాంతాలలో తల్లిదండ్రులు పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని అందుకు తగ్గటుగా విద్య బోధన ప్రభుత్వ పాఠశాలలో ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తి స్థాయి వైద్య సేవలు ఎందుకు అందడంలేదు అనే విషయంపై తన ప్రమాణస్వీకారం అయిన మరుసటిరోజే ఎయిమ్స్‌ను సందర్శించి సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, డీఈఓ నారాయణ రెడ్డి, డీఆర్‌డీఓ కృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ లతరాజేష్‌బాబు, మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోళి పింగల్ రెడ్డి, బండారి ఆగమయ్య గౌడ్, సుబాష్ రెడ్డి, పాండు రంగం గౌడ్,, రంగ గోపాల్ గౌడ్, యుజవన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి, దూడల మధు, శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

## బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజి యాదవ్



కోదాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజి యాదవ్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ టెట్, డీఎస్సీకి నిరుద్యోగులు ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందన్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవాలని నెట్ సెంటర్‌కు వెళ్తే ఫీజు రూ.1000 చెల్లించాలని చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా 7 సంవత్సరాల క్రితం ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తే ఫైనల్ లిస్ట్ ఇప్పటి వరకు చేయలేకపోయారని దుయ్యబట్టారు. ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప ఆచరణలో ఫలితం లేదన్నారు. నిరుద్యోగుల కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

# కూకట్‌పల్లిలో అప్రిలియా బైక్ షోరూం ప్రారంభోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పియాజియో మార్క్యూ 2- వీలర్ బ్రాండ్ అప్రిలియా, వెప్పా, మోటో గుజ్జీలను రిటైల్ చేయడానికి మోటోప్లెక్స్ షోరూమ్ (ప్రీమియర్ ఆటోమొబైల్స్)ను హైదరాబాద్ కూకట్ పల్లిలో షో రూమ్ లో పియాజియో ఇండియా ఆవిష్కరించారు.కొత్త మోటోప్లెక్సీ షోరూమ్ 2-వీలర్ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రమువంశీ, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్- 2- వీటర్ మార్కెటింగ్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్ అపూర్వ సైగల్ సమక్షంలో ఆవిష్కరించారు. ప్రీమియం ఫాగిపిస్ స్టోర్ పియాజియో గ్రూప్ మార్క్యూ 2 వీలర్ ఉత్పత్తులను అందిస్తుంది అని చెప్పారు. ఆపై లియా స్కూటర్, స్పోర్టీ బైక్ పోర్ట్ ఫోలియా, మోటో గుజ్జి ఎంపిక చేసిన సి బి యులను పూర్తిగా నిర్మించబడిన యూనిట్లు అలాగే కొనుగోలుదారులకు స్టైలిష్ విలాసవంతమైన వప్పా స్కూటర్లను అందిస్తుంది అని తెలిపారు. ఈ ప్రీమియమ్ షోరూమ్ ఆప్రిలియా పోర్ట్ పోలియో పూర్తి శ్రేణిని, ఎంపిక చేసిన మోలో గుజ్జి పోర్ట్ పోలియోను. వీటితోపాటుగా స్టైలిష్ వస్పా స్కూటర్లను అందిస్తుంది అని అన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన అనుభవం ద్వారా ప్రేక్షకులకు లీనమయ్యే బ్రాండ్ అనుభవాన్ని ఇది అందజేస్తుంది అని చెప్పారు. కార్యక్రమంలో అప్రిలియా, వెస్పా, మోటో గుజ్జి ఉత్పత్తుల శ్రేణిని ప్రదర్శించడంతోపాటు నగరానికి చెందిన ఆప్రిలియా 5457 గర్వించదగిన యజమానులకు సరికొత్తగా వాటిని అందజేయడం జరిగింది అని అన్నారు. భారతదేశంలోని కస్టమర్లకు పియాజియో ఇండియా 2- వీలరీసిల్స్ మరియు విక్రయానంతర అనుభవాన్ని పెంపొందించడంలో ఈ చర్య కీలకమైన దశను సూచిస్తుంది అని చెప్పారు. అప్రిలియా 4 ప్యాక్టరీ ఇది కేవలం మోటార్ సైకిల్ కాదు ఇది ఒక బ్లాక్-ఫోకస్డ్ మెషిన్, అత్యుత్తమ వేగం కోసం సూక్ష్మంగా రూపొందించబడింది అని అన్నారు.

# హైదరాబాద్‌లోని డ్రీమ్ బాస్కెట్‌బాల్ అకాడమీలో కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ఫైనల్స్ జరగనున్నాయి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ సహకారంతో, జూన్ 14వ తేదీన హైదరాబాద్లోని సౌత్ జోన్తో ప్రారంభమయ్యే కాలేజియేట్ స్లామ్ షోడౌన్ ప్రారంభ దశతో ప్రారంభమైంది. ఈ అత్యాధునిక ఓపెన్ బాస్కెట్బాల్ టోర్నమెంట్, భారతదేశంలోని యూనివర్సిటీ/కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది, యువ ప్రతిభను పెంపొందించడం మరియు ఔత్సాహిక బాస్కెట్బాల్ క్రీడాకారులు వృాఎత్తిపరమైన దశకు వెళ్లేందుకు నిర్మాణాత్మక మార్గాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. యూనివర్శిటీ విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు ఉన్నత స్థాయిలో పోటీ పడేందుకు వేదికను అందించడానికి మేము సంతోషిస్తున్నాము. కాలేజియేట్ స్లామ్ షోడౌన్ భారతదేశంలో అట్టడుగు స్థాయిలో బాస్కెట్బాల్ను ప్రోత్సహించే మా మిషన్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అథ్లెట్లందరికీ ఆతిథ్యం ఇవ్వడం మాకు సంతోషంగా ఉంది. విభిన్న ప్రతిభ కలిగిన సౌత్ జోన్, వృాఎత్తిపరమైన కీర్తిని లక్ష్యంగా చేసుకుంటుంది – ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ యొక్క సి. ఈ .వో సన్నీ భండార్కర్ అన్నారు. దేశవ్యాప్తంగా 180 బాలుర జట్లు మరియు 60 బాలికల జట్లు నమోదు చేసుకోవడంతో కాలేజియేట్ స్లామ్ షోడౌన్కు అద్భుతమైన స్పందన వచ్చింది. భారతదేశ యువతలో బాస్కెట్బాల్ పట్ల పెరుగుతున్న ఆసక్తి మరియు ఉత్సాహాన్ని ఇది నిజంగా నిర్వచిస్తుంది. కాలేజియేట్ స్లామ్ షోడౌన్ నాలుగు జోన్లుగా విభజించబడింది: నార్త్, సౌత్, ఈస్ట్ మరియు వెస్ట్, పోటీలు పురుష మరియు స్త్రీ విభాగాల్లో నిర్వహించబడతాయి. ఒక జోన్లో ఓపెన్ టీమ్లను ఏర్పాటు చేయవచ్చు, బహుళ విశ్వవిద్యాలయాల ఆటగాళ్లు ఏకం కావడానికి మరియు కలిసి పోటీ చేయడానికి వీలు కల్పిస్తుంది. జోనల్ ఛాంపియన్షిప్ల జాతీయ ఛాంపియన్షిప్లో ముగుస్తాయి, ఇక్కడ ప్రతి జోన్ నుండి విజేతలు అంతిమ టైటిల్ కోసం పోరాడుతారు. హైదరాబాద్లోని డ్రీమ్ బాస్కెట్బాల్ అకాడమీలో సౌత్ జోన్ లెగ్ నిన్న ప్రారంభమైంది, ఇందులో 32 పురుషుల జట్లు మరియు 16 మహిళల జట్లు పాల్గొన్నాయి.

# ఏఐ వాహనం కోసం ఫ్యూచరిస్టిక్ టైర్ల ఆవిష్కరణ కు ' కల్కి 2898 ఏడి' తో భాగస్వామ్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న, ప్రభాస్ నటించిన ' కల్కి 2898 ఏడి' సినిమాలో కనిపించే రోబోటిక్ వాహనం ' బుజ్జి' కోసం అత్యాధునిక టైర్లను అభివృాఎద్ధి చేయడానికి మరి ఆవిష్కరించడానికి ఆ చిత్రంతో భాగస్వామ్యం చేసుకున్నట్లు (సిఈఎటీ) స్పెషాలిటీ ప్రకటించింది. ఈ భాగస్వామ్యం సియట్ యొక్క అత్యాధునిక సాంకేతికతను వెల్లడిస్తుంది. మొబిలిటీ యొక్క భవిష్యత్తును ముందుకు నడపడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ' కల్కి 2898 ఏడి'. ఈ చిత్రంలో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్ మరియు కమల్ హాసన్ సహా ఆకట్టుకునే తారాగణం ఉంది. ఈ చిత్రంలో ఏఐ సాంకేతికత తో నడిచే కారు, బుజ్జి. భవిష్యత్ తరవు డిజైన్ , ఆవిష్కరణలను సూచిస్తుంది. ఈ వాహనం వలె అధునాతనమైన టైర్లు దీనికి అవసరం.(సిఈఏటి) స్పెషాలిటీ ' బ్లాక్ పాంథర్' చిత్రం కోసం వాహనాల ను రూపొందించిన హాలీవుడ్కు చెందిన హైసు వాంగ్ రూపొందించిన 'బుజ్జి' ఆటోమోటివ్ డిజైన్ సాంకేతికత యొక్క భవిష్యత్తు కు ప్రతీకగా నిలుస్తుంది. వాంగ్ డిజైన్కు జీవం పోసే కదులుతున్న కారును చిత్ర నిర్మాతలు కోరుకున్నారు. స్పెషాలిటీ ఈ సవాలును అధిగమించింది. ఈ అద్భుతమైన వాహనాన్ని సమగ్రం చేస్తూ ,అత్యాధునిక టైర్లను రూపొందించింది.చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమిత్ తోలానీ మాట్లాడుతూ కల్కి 2898 ఏడి కోసం బుజ్జితో భాగస్వామ్యం చేసుకోవటం మాకు ఒక అద్భుతమైన అవకాశం అందించింది. ఇది మా సరిహద్దులను అధిగమించడానికి ,కొత్త సాంకేతికతలు , వస్తువులను అన్వేషించడానికి వీలు కల్పించింది. ద్యుతిమాన్ ఛటర్జీ తో పాటుగా అతని ఆర్ అండ్ డి బృాఎందం ఈ విజన్కు జీవం పోసింది, వారి సృాఎజనాత్మకత ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. టైర్ల ఆవిష్కరణ లో భవిష్యత్ కోసం వేదికను ఈ ప్రాజెక్ట్ అందిస్తుంది. మా బృాఎందం మా టైర్లు నిజంగా ఉత్సాహవంతులు కోసం రూపొందించబడ్డాయని అన్నారు. స్పెషాలిటీలో ఆర్ అండ్ డి హెడ్, ద్యుతిమాన్ ఛటర్జీ మాట్లాడుతూబుజ్జి కోసం టైర్లను సృాఎష్టించడం ఒక స్ఫూర్తిదాయకమైనప్పటికీ కష్టం తో కూడిన పని. కొత్త




సాంకేతికతలు మెటీరియల్ లను పరీక్షించడానికి ఇది మాకు ఒక ప్రత్యేకమైన వేదికను అందించింది. అత్యుత్తమ ఓటిఆర్ టైర్ లను అభివృాఎద్ధి చేయడంలో స్పెషాలిటీ ఇప్పటికే ప్రసిద్ధి చెందింది.ఈ ప్రాజెక్ట్ మా ప్రమాణాలను మరింత మెరుగుపర్చడానికి తోడ్పడిందని అన్నారు. సృాఎజనాత్మకత మరియు ఖచ్చితమైన ఇంజనీరింగ్ను కలిగిన ఒక మనోహరమైన ప్రయాణం, బుజ్జి టైర్ల అభివృాఎద్ధి. ఈ ప్రక్రియ మేధోమథన కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సమయంలో డిజైనర్లు, ఇంజనీర్లు, మెటీరియల్ శాస్త్రవేత్తలు పలు డిజైన్ లను చేయడానికి సహకరించారు.బుజ్జి యొక్క భవిష్యత్తు రూపాన్ని సామర్థ్యాలను స్ఫూర్తిగా తీసుకుని, ఈ బృాఎందం మెటీరియల్స్, టెక్నాలజీలు సౌందర్యం గురించి విస్తృాఎతమైన చర్చలు జరిపింది. ఈ సెషన్లు వారి ఆలోచనలకు జీవం పోసాయి. ఈ ప్రాజెక్ట్ లో ప్రధాన ఆకర్షణగా ఇంజనీరింగ్ నైపుణ్యం నిలుస్తుంది. టైర్లు అధిక వెడల్పు ప్రత్యేక యాస్పెక్ట్ రేషియో 30ని కలిగి ఉంటాయి, ఇది అత్యుత్తమ పనితీరు టార్క్ను నిర్ధారిస్తుంది. అదనంగా, టైర్లు 4 టన్నుల వరకు ఆకట్టుకునే లోడ్-బేరింగ్ కెపాసిటీని కలిగి ఉంటాయి. ఇవి అత్యంత మన్నికైనవి. బుజ్జి యొక్క బలమైన నిర్మాణాన్ని సమర్థించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సెట్ సహకారం టైర్ టెక్నాలజీలో కొత్త బెంచ్మార్క్ను నెలకొల్పింది, ఆవిష్కరణ శ్రేష్ఠత పట్ల కంపెనీ నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఆఫ్-ది-రోడ్ టైర్లకు పేరుగాంచిన స్పెషాలిటీ దాని పరిశ్రమ నైపుణ్యం నిరూపితమైన ట్రాక్ రికార్డ్ కారణంగా ఈ ఫ్యూచరిస్టిక్ టైర్లను అందించడానికి మొదటి ఎంపికగా నిలిచింది. ఆవిష్కరణల వారసత్వం ముందస్తు ఆలోచనా విధానంతో, తదుపరి ఆటోమోటివ్ ఎక్సలెన్స్ యుగంకు నాయకత్వం వహించటానికి సెట్ సిద్ధంగా ఉంది. బుజ్జి కల్కి 2898 ఏడి తో ప్రయాణం ఈ మార్గాన్ని ప్రకాశవంతం చేసింది.

# జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జింకానా మహిళ పవర్ లిఫ్టర్‌లకు పతకాలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, జింఖానా కు చెందిన మహిళా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు 7 నుండి 10 వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కోచ్ హేమలత ఆధ్వర్యంలో పవర్ లిఫ్టింగ్, మహిళా క్రీడాకారుల పతకాలను సాధించారు. తేజస్వి, అనుష్క, షణ్ముఖి, బంగారు పతకాలు, భవిష్య వెండి పతకాలను సాధించారు.



# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా సుగంధిని



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : జలమండలి జనరల్ మేనేజర్ ఏజే సుగంధిని.. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక య్యారు. ఈ మేరకు ఆమెకు అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.జి. నిర్మల ధ్రువపత్రం అందజేశారు. సభ్యులంతా.. ఆమెను ఏకగ్రీకవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వచ్చే మూడేళ్ల కాలానికి ఆమె ఈ పదవిలో కొనసాగనున్నట్లు వెల్లడించారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో క్రాంతి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న రూ.21 లక్షల జిహెచ్ఎంసి నిధులతో మంజూరైన సి.సి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో మరియు కాలనీ వాసులతో కలిసి శుక్రవారం పరిశీలించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు లెవల్ మరియు వాల్ టు వాల్ సీసీ రోడ్డు వేయాలని నాణ్యతతో కూడిన రోడ్లు, డ్రైనేజీలు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృాఎద్ధి చేసుకోగలిగాం అని అలాగే కాంట్రాక్టర్ కి నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ నాణ్యత పరిమాణాలలో ఏమాత్రం తగ్గకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఆనంద్, కాలనీవాసులు నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, జనార్ధన్, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకట్ రమణ, జంగయ్య, సత్యనారాయణ, కృాఎష్ణ రెడ్డి, యాదగిరి, సాయి కిరణ్, చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బసంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగండ్ల లక్ష్మి విహార్‌లో మహిళా దారుణ హత్య గొంతుకోసి హత్య చేసిన ఆటోడ్రైవర్

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత మహిళ దారుణ హత్యకు గురైన ఘటన సంచలనం సృాఎష్టించింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక సేడం ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి(32) అనే మహిళ తన భర్త, పదేళ్ల కుమారుడితో కలసి లక్ష్మీ విహార్ ఫేజ్ 1లో నివాసం ఉంటుంది. కాగా లక్ష్మి స్థానిక అపర్ణ టవర్స్ లో వంటమనిషిగా పనిచేస్తుంది. భర్త కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. .శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ ఆటో నడువుతూనే ఫైనాన్స్ వ్యాపారం చేస్తుంటాడు. ఇటీవల విజయలక్ష్మి తమ్ముడు తీసుకున్న అప్పు విషయంలో గొడవ జరిగినట్లు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినట్లు సమాచారం. అయితే శుక్రవారం మధ్యాహ్నం భరత్ గౌడ్ విజయలక్ష్మి ఇంటికి వెళ్ళి కత్తి తీసుకొని గొంతు కోయగా అక్కడికక్కడే మృాఎతి చెందింది. నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. ఘటనా స్థలికి చేరుకున్న క్లూస్ టీం, చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



కేంద్ర మంత్రిగా ఢిల్లీ లో బాధ్యతలు చేపట్టిన జి.కిషన్ రెడ్డి ని ఢిల్లీ లో కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ సెంట్రల్ హైదరాబాద్ జిల్లా అధికార్రపతినిధి కౌలన్ సత్యనారాయణ, ఇతర బీకేపీ నాయకులు తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# ప్రతి ఒక్కరూ మెగా హెల్త్ క్యాంప్‌ని సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ బెల్లంకొండ ప్రియాంక

## పేద ప్రజలకు వైద్యం చేయడం సంతోషంగా ఉంది



చివ్వెంల మేజర్ న్యూస్: పేద ప్రజలకు వైద్యం చేయడం సంతోషంగా ఉందని డాక్టర్ బెల్లకొండ ప్రియాంక అన్నారు. శుక్రవారం అర్వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అక్కల దేవి గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సాంకేతిక వైద్యంతో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలతో సూర్యాపేటాలో మునుపెన్నడు లేనివిధంగా అర్వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యుత్తమ సాంకేతికలతో కూడిన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. క్రాంతి, బెల్లంకొండ రామ్మూర్తి, పుట్ట వెంకటేశ్వర్లు, లోడె వెంకన్న, పొడిశెట్టి శ్రీకాంత్, నాగరాజు, హాస్పిటల్ సిబ్బంది ప్రశాంత్, సురేష్, నరేష్, సంజీవ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు పుట్‌ఫాత్ ఆక్రమిస్తే చర్యలు

## ట్రాఫిక్ ఎస్సై మల్లేష్



కోదాడ, మేజర్‌న్యూస్ : చిరు వ్యాపారులు పుట్‌ఫాత్ ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన చిరు వ్యాపారుల పుట్‌ఫాత్ ఆక్రమణలను క్రమబద్ధీకరించి మాట్లాడారు. చిరువ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని హితవు పలికారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, హోం గార్డ్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల పై ఆర్టీఓ అధికారుల తనిఖీలు

## ఆర్టీఓ జిలానీ

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : స్కూల్ బస్సులను తనిఖీలు చేసినట్లు ఆర్టీఓ జిలానీ తెలిపారు. నియోజకవర్గంలోని 189 బస్సులకు గాను 150 బస్సుల తనిఖీలు పూర్తైనట్లు వివరించారు. స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ టెస్టులు చేయించకపోతే చర్యలు తప్పవన్నారు. అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న మోత్కూరు ప్రతినిధులు



మోత్కూర్ మేజర్ న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖలో ఎంతో కాలంగా రక్తదానాలను ప్రోత్సహిస్తున్న రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్.ఎన్. చారి, స్థినిక ప్రజాభారతి విశ్రాంత ప్రధాన కార్యదర్శి టి ఉప్పలయ్యలు శుక్రవారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశ్వం చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టియాన్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ మదన్మోహన్, ఏవో కోటిరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గన్నారు.

# న్యాయవాదుల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : న్యాయవాదుల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఐలూ జిల్లా భాధ్యులు వి రంగారావు, ఉయ్యా నర్సయ్యలు కోరారు. నూతన చట్టాలు, కొత్త టెక్నాలజీ తదితర అంశాలపై ఐలూ ఆధ్వర్యంలో 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లో న్యాయవాదుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో శిక్షణ తరగతుల్లో పాల్గొనాలని కోరారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి. విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు.

# రానున్న నాలుగు నెలల్లో బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌ను నీటితో నింపుతాం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

బ్రాహ్మణవెల్లంలలో ఉన్న ఏఎంఆర్ ప్రాజెక్టులు భాగమైన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, ఇంజనీరింగ్ అధికారులతో తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రాహ్మణ వెల్లంల పూర్తికి చర్యలు తీసుకోలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ పూర్తికి కృత నిశ్చయంతో ఉన్నారని, అందులో భాగంగానే డిసెంబర్‌లోపు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసి 65 వేల నుండి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. మూసీ ప్రక్షాళనతో నల్గొండ జిల్లాను పూర్తిగా శాశ్వతంగా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, నరసింహా హరిచంద్ర ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# సీతా పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి నోటీసు జారీ చేసిన చింతలపాలెం ఎంఈఓ

**మూడు రోజుల్లో బ్లాక్ బి బిల్డింగ్ అనుమతులు**

**2019లో సమర్పించిన ఎన్ఓసి సంబంధించిన పూర్తి సమాచారం అందించాలి**

**ఫేక్ సర్టిఫికేట్ తయారు చేపించి అనుమతులు పొందారంటూ**

**పదిమందిపైగా లిఖితపూర్వకంగా కంప్లైంట్**

**ఫీజులు గురించి తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టొద్దు**



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గల సీతా మెమోరియాల్ స్కూల్‌పై గత కొన్ని రోజులుగా వస్తున్న పత్రిక కథనాలపై ఎంక్వయిరీ నిమిత్తం మండల విద్యాధికారి సీతా మెమోరియల్ స్కూల్‌పై విచారణ నిర్వహించడం జరిగింది. విచారణలో భాగంగా 2019లో సెక్షన్‌బి అనుమతుల కోసం అసలు బ్లాక్ బి గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా ఫేక్ ఎన్ఓసి తయారు చేపించి అనుమతులు పొంది దర్జాగా స్కూల్ నిర్వహిస్తున్నారని పదిమంది చింతలపాలెం యువకులు లిఖిత పూర్వకంగా మండల విద్యాధికారికి కంప్లైంట్ ఇవ్వడం దీనిపై పూర్తి విచారణ నిమిత్తం మూడు రోజుల్లోగా 2019 ఎన్ఓసికు బ్లాక్ బి బిల్డింగ్ సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు ఉంటాయని సీతా స్కూల్ యాజమాన్యానికి మండల విద్యాధికారి సైదా నాయక్ నోటీసు ఇష్యూ చేశారు. అనంతరం మంగళవారం రోజు దీనిపై ఎంపీడీవో డిఈఓతో సమగ్ర విచారణ ఉంటుందని ఎటువంటి తప్పుదోవ పట్టకుండా విచారణ ఉంటుందని పత్రిక మిత్రులకు తెలియజేశారు.

# మీని ట్యాంక్ బండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఇరిగేషన్ అధికారులు మరియు స్దానిక కాంగ్రేస్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు మ్యాప్ పై ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ అధికారులు ఈ పెద్ద చెరువు నుండి నీరు పలు గ్రామాలకు పోతాయని అందుకు లింక్ కాలువలు కలవని వివరించారు. ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు,నియోజక వర్గ బీసీ సీనియర్ కాంగ్రేస్ నాయకులు ప్రమోద్ కుమార్,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్,పట్టణ మాజీ కాంగ్రేస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,ఆసేంబ్లీ అధ్యక్షులు అవేజ్ చీస్తీ,తదితరులు పాల్గోన్నారు.

**జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్**

# పాఠశాలలో ఫీజులో 50శాతం రాయితీ అందించాలి

**- షానూర్ బాబ**



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రిభువనగిరి జిల్లా ఆధ్యక్షులు షానూర్ బాబా ఇద్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగేను కలసి వినతి పత్రంను ఇచ్చారు. అనంతరం షానూరు బాబ మాటలాడుతు నిత్యం అటు ప్రభుత్వంనకు ఇటు ప్రజలకు సంధానకర్తలుగా నడుచుకుంటు ముందుకు సాగుతున్నారు జర్నలిస్టులు. వీరికి జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలో కూడ ఫీజులలో 50శాతం రాయితీని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికోప్పల శ్రీనివాస్, జర్నలిస్టు శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

**అనుమతులు లేని బిల్డింగ్‌లో క్లాస్‌లు నడుపుతున్న**

# శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలి

- ★ చల్లగురుగుల రఘుబాబు ★ అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ వైష్ణవి కళాశాల
- ★ నిబంధనలకు వ్యతిరుఖంగా ప్రైవేట్ భవనంలో నడుపుతున్న శ్రీ వైష్ణవి కళాశాల
- ★ 2021-23వరకు విద్యను కోనసాగించిన విద్యార్థికి నేటికి ఇవ్వని లాంగ్ మేమో



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని శ్రీవైష్ణవి ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఎలాంటి అనుమతులు తీసుకోకుండ ,పట్టణంలోని రాధకృష్ణమూర్తి ప్రైవేట్ ఆసుపత్రి ప్రాంగణంలో తరగతి క్లాస్‌లు నడుపుతున్నారని,అట్టి కళాశాలపై సంబందిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘు బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భువనగిరి పట్టణంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల యాజమాన్యం కిసాన్ నగర్‌లో జూనియర్ కళాశాలకు అనుమతులు తీసుకుని,మరల గంజ్‌లోని శ్రీ రాధ క1ష్ణమూర్తి ప్రైవేట్ ఆసుపత్రి పై అంతస్దులో తరగతులను నిర్వహిస్తున్నారని,విద్యార్దులకు ఇక్కడ ఎమైన జరగరానిది జరిగితే ఏవరు భాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు రఘుబాబు. శ్రీ వైష్ణవి కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన ఫీజుల కంటే అధికంగ వసూలు చేస్తున్నారని,ఫీజు రియంబర్స్‌మెంట్ కింద విద్యార్దులకు వస్తున్న ఫీజు డబ్బులను కూడ కళాశాల యాజమాన్యమే తీసుకుంటుందని తెల్పారు. ఫీజులు కట్టని వారికి నేటికి లాంగ్ మేమోలు ఇవ్వడంలేదని తెల్పారు. అందుకు ఊదహరణగా సిరికొండ దిక్షిత తండ్రి నర్సింహ్మా విద్యార్దిని 2021-2023వ సంవత్సరంలో రెండు సంవత్సరాలకు కలిపి ప్రభుత్వ ఫీజు కంటే రూ॥40,710 ఇచ్చినా కూడ నేటికి అట్టి విద్యార్దికి పాస్ మేమో ఇవ్వలేదని అన్నారు. ఇకనైన కళాశాల గుర్తింపును రద్దు చేసి ఎక్కువ ఫీజు వసూలు చేసిన విద్యార్దులకు తిరిగి డబ్బులు ఇవ్వాలని అధికారులను కోరారు.